TELANGANA RISING 2047

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2025

Vol. VII, Issue 35




రైతు సంక్షేమమే వ్యవసాయ కమిషన్ ధ్యేయం: ఎం. కోదండ రెడ్డి



















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
AUGUST 2025
Vol. VII, Issue 35
http:softnet.telangana.gov.in



"స్వచ్ఛమైన గాలి, ఆహారం, నీరు, ఆశ్రయాన్ని కల్పిస్తూ మన గ్రహాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రకృతి కల్పతరువు వంటిది. కాని, నేటి నాగరికుడు తన మనుగడ కోసం కూర్చున్న కొమ్మను నరుక్కుంటున్న చందాన ప్రకృతికి కీడు తలపెడుతూ, చేజేతులా తన భవిష్యత్తును తానే నాశనం చేసుకుంటున్నాడు. పర్యావరణ వ్యవస్థలలో సమతుల్యతను కాపాడే అడవులు, నదులు, జంతువులను రక్షించుకోలేకపోతే భూగ్రహం ఉనికికే ప్రమాదం. అంతరించిపోతున్న జాతులను రక్షించడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, జీవనోపాధి కోసం ప్రకృతిపై ఆధారపడిన సంఘాలకు మద్దతు ఇవ్వడానికి ప్రకృతి పరిరక్షణ తప్ప వేరే మార్గం లేదు. ఈ నేపథ్యంలో ప్రతీ సంవత్సరం జూలై 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది భూమిని రక్షించడానికి ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించే ఒక ప్రత్యేక రోజు. 1990ల చివరలో ప్రారంభమైన దీనికి ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ మద్దతు కల్పిస్తోంది. "ప్రజలను– మొక్కలను అనుసంధానించడం, వన్యప్రాణుల సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించడం" అనేది ఈ సంవత్సరం థీమ్. అందుకోసం చెట్లను నాటడం, వ్యర్థాలను తగ్గించడం, అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా, భవిష్యత్ తరాలకు పచ్చని, సురక్షితమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు మన వంతు కృషి చేద్దాం!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- రైతు సంక్షేమమే వ్యవసాయ కమీషన్ ధ్యేయం: ఎం. కోదండ రెడ్డి
- సురక్షిత ఇంజక్షన్ పద్ధతులు – ఇమ్యునైజేషన్ ప్రత్యేక కార్యక్రమం
- మహిళాభివృద్ధి అండ్ శిశు సంక్షేమ శాఖ: ఎఫ్ఆర్ఎస్ పై విశ్లేషణ
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలు – పరిమళిస్తున్న విద్యా కుసుమాలు
- వినూత్నంగా డా. అంబేద్కర్ యూనివర్సిటీ విద్యా కార్యక్రమాలు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్–డి పరీక్షలపై అవగాహన తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గైడెన్స్ క్లాసులు
- ఇన్నోవేషన్ & డిజైన్ థింకింగ్, ఆర్థిక అక్షరాశ్యత కార్యక్రమాలు
- కరెంట్ అఫైర్స్: జూన్ 2025 – అంతర్జాతీయ అంశాలు
- ఔత్సాహిక అభ్యర్థుల కోసం ప్రవేశాలు, ఉద్యోగాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: క్రీడా గాయాలకు కారణాలు – నివారణ చర్యలు
- రైతుమిత్ర: వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే సమాచార సాధనాలు
- వచ్చేవారం టి–సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాల సమాచారం


## రైతు సంక్షేమమే వ్యవసాయ కమీషన్ ధ్యేయం: ఎం. కోదండ రెడ్డి



వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం ప్రాధాన్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమీషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కమీషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయం – రైతు సమస్యలు అనే అంశంపై జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ కమీషన్ భూమి హక్కు, విత్తనం విషయాలలో రైతులకు న్యాయం చేసిందని, ముఖ్యంగ సమగ్రమైన విత్తన చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కమీషన్ సభ్యులు, మరికంటి భవాని మాట్లాడుతూ నిజామాబాద్ పశుపు రైతులకు అండగా నిలచామని, సాంకేతిక పద్ధతులను తీసుకురావడం జరిగిందన్నారు. సభ్యులు, భూమి సునీల్ మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు ఎదుర్కుంటున్న సమస్యలన్నింటిపై ఆలోచన చేస్తూ, వారికి అన్నింటా సహాయసహకారాలను అందించడమే కమీషన్ లక్ష్యమని అన్నారు. సభ్యులు, ఎస్.ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల విషయంలో చిన్న కమతాల రైతులకు సహాయపడే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. మెంబర్ శ్రీ రాములు నాయక్ మాట్లాడుతూ ఒకే పంటకు బదులు సీజన్ బట్టి వివిధ రకాల పంటలు వేయడం వలన కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ – డి పోస్టులకు గాను నిర్వహిస్తున్న పోటీ పరీక్షలను ఉద్దేశించి ఔత్సాహిక అభ్యర్థులు విజయం సాధించేలా టి

Continued on page 04

## GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వివిధ పోటీలు ఒక ఎత్తైతే, వాటికి సంబంధించిన సిలబస్, ప్రశ్నా పత్రాలు, వాటి పరిష్కారాలను అందిబుచ్చుకోవడం ఒక ఎత్తు. విభిన్నమైన

Continued on page 06

## CURRENT AFFAIRS

ఈ వారం కరెంట్ అఫైర్స్ లో టి–సాట్ నెట్వర్క్ జూన్ మాసానికి చెందిన జాతీయ అంశాలను అందించింది. నాలుగవ ఆర్థిక వ్యవస్థగా మనదేశం ఆవిర్భవించిన నేపథ్యంలో

Continued on page 08

## AROGYAMITHRA

సాధారణంగా ఆడే క్రీడాకారులలో కంటే అప్పుడప్పుడు క్రీడల్లో పాల్గొన్న వారిలోనే ఎక్కువగ క్రీడా గాయాలు అవుతాయని సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్

Continued on page 10

## RAITHUMITHRA

వానాకాలం పంటల్లో ఎరువుల యాజమాన్యం పద్ధతులను సమగ్రంగా వివరించారు, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల, ఆగ్రానమీ, అసోసియేట్ ప్రొఫెసర్, డా. పి. సతీష్. చౌదు

Continued on page 10


SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు – జులై 28

- పెరూ జాతీయ దినోత్సవం – 1972
- చారు మజుందార్ (నక్సలైట్ ఉద్యమం వ్యవస్థాపకుడు) మరణం – 1972
- ఆస్ట్రియా-హంగరీ సెర్బియాపై యుద్ధం ప్రకటించాయి. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది – 1914
- మాజీ వెస్టిండీస్ క్రికెట్ క్రీడాకారుడు సర్ గార్ఫీల్డ్ సోబర్స్ పుట్టినరోజు – 1936
- ఆంధ్ర ప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి, కాసు బ్రహ్మానందరెడ్డి జననం – 1909
- ఇళ్ళ స్థలాల కోసం వామపక్షాలు చేసిన ఉద్యమంలో భాగంగా జరిగిన ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్త బందులో ముదిగొండ వద్ద పోలీసు కాల్పులు జరిగి, ఏడుగురు మరణించారు – 2007
- ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం
- డాక్టర్ ముల్లాపుడి హరిశ్చంద్ర ప్రసాద్ జయంతి (ప్రముఖ పారిశ్రామికవేత్త) – 1921
- న్యూజీలాండ్ క్రికెట్ క్రీడాకారుడు జేకబ్ ఓరం పుట్టిన రోజు – 1978
- భారతదేశ 6వ ప్రధానమంత్రిగా చరణ్ సింగ్ ప్రమాణస్వీకారం – 1979
- తల్లిదండ్రుల దినోత్సవం (జూలై నాలుగో ఆదివారం)

## సురక్షిత ఇంజక్షన్ పద్ధతులు – ఇమ్మ్యునైజేషన్ ప్రత్యేక కార్యక్రమం




కమీషనరేట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా "సురక్షిత ఇంజక్షన్ పద్ధతులు, ఇమ్మ్యునైజేషన్" అనే అంశంపై ప్రత్యక్ష కార్యక్రమం ప్రసారమైంది. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి), స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా సురక్షిత ఇంజక్షన్ ఏ విధంగా, ఏ మోతాదులో ఇవ్వాలి, పాటించవలసిన మార్గదర్శకాలేమిటి, యువిన్ లో రిజిస్ట్రేషన్, రిపోర్టింగ్ ఎలా చేయాలో వివరించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి, సర్వైలెన్స్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ మురారి రాజేంద్ర ప్రసాద్ ఇమ్మ్యునైజేషన్ పై హెల్త్ వర్కర్స్ మరియు సూపర్వైజర్స్ కు పలు సూచనలు చేశారు. కొత్తగా సవరించిన జాతీయ రోగనిరోధకత షెడ్యూల్ లో పొందుపరచిన అంశాలను సిబ్బంది అనుసరించాలని పేర్కొన్నారు. పిల్లలు పుట్టినప్పటినుంచి ఐదు సంవత్సరాల వరకు ఇవ్వాల్సిన టీకాలను ఏ వయస్సులో, ఎప్పుడు, ఎలా ఇవ్వాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు సమగ్రంగా వివరించారు డా. మురారి రాజేంద్ర ప్రసాద్

"అసమర్థులకు అవరోధాలుగా కనిపించేవి సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## మహిళాభివృద్ధి అండ్ శిశు సంక్షేమ శాఖ: ఎఫ్ఆర్ఎస్ విశ్లేషణ





మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ పై అంగన్వాడి ఉపాధ్యాయులు, సూపర్వైజర్స్ కు టి-సాట్ వేదికగా సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్, డాక్టర్ రాహుల్ సాధు మాట్లాడుతూ పోషణ్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ముఖ్యంగా ఫేస్ ను క్యాప్చర్ చేయడం, ఈకెవైసీని పొందుపరచడం, ఫేస్ మ్యాచింగ్ చేయడం అనేవి ప్రధానమైన అంశాలుగా పేర్కొన్నారు. స్టేట్ కోఆర్డినేటర్ మెర్విన్ మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ సిస్టమ్ మూడు పద్ధతులలో జరుగుతుందన్న విషయాన్ని ప్రతీ అంగన్వాడి కార్యకర్త గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఆధార్ కార్డ్ లోని అభ్యర్థుల వివరాల ఆధారంగా అన్నీ నమోదు చేయాలని కార్యకర్తలను కోరారు. పోషణ్ అభియాన్ లో పిఎమ్ అండ్ ఇ గా సేవలందిస్తున్న కల్పన మాట్లాడుతూ

## చరిత్రలో ఈ రోజు - జులై 29

- పారిశ్రామికవేత్త J.R.D. టాటా పుట్టినరోజు – 1904
- ప్రసిద్ధ సంఘసంస్కర్త, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ మరణం – 1891
- ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ORS) రోజు
- అరుణ అసఫ్ అలీ (స్వాతంత్ర్యోద్యమ నాయకురాలు) మరణం – 1996
- తెలుగు కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి పుట్టినరోజు – 1931
- అంతర్జాతీయ పెద్ద పులుల దినోత్సవం గా ప్రకటించారు
- ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ స్థాపించబడింది – 1876
- బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ పుట్టినరోజు – 1959
- బాలీవుడ్ హాస్యనటుడు జానీ వాకర్ మరణం – 2003
- ఇటలీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు ముస్సోలినీ జననం - 1883

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలు – పరిమళిస్తున్న విద్యా కుసుమాలు




తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం చాలా కృషి చేస్తున్నదని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్, ప్రాంతీయ ఉపసంచాలకులు బి. జయప్రదాబాయి అన్నారు. ఇంటర్మీడియెట్ బోర్డ్ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా "ప్రభుత్వ ఇంటర్మీడియెట్ కళాశాలలు – పరిమళిస్తున్న విద్యా కుసుమాలు" అనే అంశంపై జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో ఆర్జేడీ జయప్రదాబాయి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ కళాశాలల స్థితిగతులు, రాష్ట్రంలో కళాశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఎటువంటి రుసుము లేకుండా టెక్స్ట్ బుక్స్ తో సహా ఉచితంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని, చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. తెలంగాణాలో అనుబంధ సంస్థలతో కలిపి ఉన్న 3300 జూనియర్ కళాశాలల్లో నాణ్యత గల లెక్చరర్స్ ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేట్ జిల్లా, దామరగిద్ద, జిజెసి ప్రిన్సిపాల్ ఎస్. ఆనంద్ కుమార్, వనపర్తి జిల్లా, పెబ్బేరు జిజెసి ప్రిన్సిపాల్, డి. భద్రాశేన్, సిద్దిపేట్ జిల్లా, జగదేవ్పూర్ జిజెసి, ప్రిన్సిపాల్ బి. రాజన్న లు తమ కళాశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపడుతున్న చర్యలను గురించి వివరించారు.

""విజయం ప్రయాణమేగానీ గమ్యం కాదు" – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## వినూత్నంగా డా. అంబేద్కర్ యూనివర్సిటీ విద్యా కార్యక్రమాలు





సమాజంలో ఉన్నత విద్యకు నోచుకోని, విద్యావకాశాలను కోల్పోయిన వారికి ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించబడిందని అకడమిక్ డైరక్టర్, ప్రొఫెసర్ జి. పుష్పా చక్రపాణి అన్నారు. టి-సాట్ వేదికగా "నూతన దిశగా డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అడుగులు" అనే అంశంపై జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో పుష్పా చక్రపాణి మాట్లాడుతూ దూరవిద్య ద్వార సైన్స్ సబ్జెక్టుల్లో డిగ్రీ కోర్సును మొట్టమొదటిసారిగా ప్రారంభించిందని, 2007 లో సైన్స్ పీజీ కోర్సులనూ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. సర్టిఫికేట్, డిప్లొమా, పిహెచ్‌డి కోర్సులను కూడా అందిస్తున్నదని అన్నారు. ఇ.ఎమ్.ఆర్.సి డైరక్టర్, రవీంద్రనాథ్ సోలమన్ మాట్లాడుతూ ఎమ్.ఎ, ఎమ్.ఎస్సీ, ఎమ్.కామ్ పీజీ కోర్సులలో ఎమ్.కామ్ ప్రత్యేకమైనదని, అందులో ఎలాంటి డిగ్రీ కోర్సులు చేసిన విద్యార్థులైనా జాయిన్ కావచ్చని అన్నారు. అదేవిధంగా ఎంబిఎ కోర్సులో జనరల్, హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులున్నాయని, వాటి ద్వారా ఉద్యోగావకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఒకేషన్ ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ పల్లవి కాబ్దె మాట్లాడుతూ సైన్స్ కార్యక్రమాల కోసం కేంద్ర ప్రభుత్వం పిఎమ్-ఉషా స్కీమ్ క్రింద ఇరవై వేల కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు.

## చరిత్రలో ఈ రోజు – జులై 30

- హెన్రీ ఫోర్డ్ పుట్టినరోజు (అమెరికన్ ఆటోమొబైల్ తయారీదారు) – 1863
- డా.ఎస్.ముత్తులక్ష్మి రెడ్డి (సామాజిక సంస్కర్త) జననం – 1886
- హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ స్క్వార్జెనెగర్ పుట్టిన రోజు – 1947
- బాగ్దాద్ నగరం స్థాపించబడినది - AD 762
- న్యాయవాది, రచయిత రాచకొండ విశ్వనాథ శాస్త్రి ( రావిశాస్త్రి ) పుట్టినరోజు – 1922
- డాక్టర్ జి. సమరం పుట్టినరోజు ( ప్రముఖ వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్త మరియు రచయిత ) – 1939
- భారతీయ గాయకుడు, నటుడు సోను నిగమ్ పుట్టినరోజు – 1973
- అంతర్జాతీయ స్నేహ దినోత్సవం
- ప్రముఖ నటుడు సోనూసూద్ పుట్టినరోజు - 1973

## రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్-డి పరీక్షలపై అవగాహన తరగతులు

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ – డి పోస్టులకు గాను నిర్వహిస్తున్న పోటీ పరీక్షలను ఉద్దేశించి ఔత్సాహిక అభ్యర్థులు విజయం సాధించేలా టి-సాట్ అవగాహన తరగతులను రూపొందించింది. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమవుతున్న గతవారం తరగతులను చూద్దాం. ప్యూర్ మ్యాథ్స్ లో భాగంగా జ్యామెట్రీ, కోఆర్డినేట్ జ్యామెట్రీ, స్క్వేర్ రూట్స్ అండ్ క్యూబ్ రూట్స్ పాఠాలను నిపుణులు సోదాహరణంగా వివరించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో స్పేస్ సెక్టార్స్ లో విభిన్న అంశాలను కూలంకషంగా నిపుణులు చర్చించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అర్థమ్యాటిక్స్ అంశంలోని ట్రైన్స్, బోట్స్ అండ్ స్ట్రీమ్స్, ఎలిగేషన్స్ మొదలైన పాఠాలను వివరించారు. పబ్లిక్ పాలసీ సబ్జెక్టుల్లో ప్రభుత్వ విధానాల తయారీఅ - విధాన ప్రక్రియ, ఆచరణ, విధాన మూల్యాంకనం – ఫీడ్ బ్యాక్, సామాజిక పరిషత్తులు వంటి అంశాలపై నిపుణులు వివరించారు.




"మన శక్తి కన్నా సహనం ఎక్కువ ఫలితాన్నిస్తుంది" – ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB GROUP - D 2025


| |
|---|
| RRB Group D - Pure Maths - Geometry (Part-5) \| T-SAT |
| RRB Group - D \| General Science - Science & Technology : Space Sectors (Part-5) \| T-SAT |
| RRB Group D - Arithmetic - Trains (రైళ్లు) (Part-2) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| T-SAT |
| RRB Group D - Pure Maths - Geometry (Part-6) \| T-SAT |
| RRB Group - D \| General Science - Science & Technology : Space Sectors (Part-6) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Boats and Streams (పడవలు మరియు ప్రవాహాలు) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| T-SAT |
| RRB Group D - Pure Maths - Coordinate Geometry (Part-1) \| T-SAT |
| RRB Group - D \| General Science - Science & Technology : Space Sectors (Part-7) \| T-SAT |
| RRB Group D - Arithmetic - Alligations (మిశ్రమములు) (Part - 1) \|\| T-SAT |
| RRB Group D - Public Policy - విధాన ముల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| T-SAT |
| RRB Group - D \| General Science - Science & Technology : Space Sectors (Part-8) \| T-SAT |
| RRB Group D - Arithmetic - Alligations (మిశ్రమములు) (Part - 2) \|\| T-SAT |
| RRB Group D \| Pure Maths - Square Roots and Cube Roots \| T-SAT |
| RRB Group D - Public Policy - సామాజిక పరిస్థితులు \| T-SAT |
| RRB Group D - Pure Maths - Areas and Perimeters (Part-1) \| T-SAT |
| RRB Group - D \| General Science - Chemistry - Basic Concepts \| T-SAT |
| RRB Group - D \| Indian History (Modern)- Indus Valley Civilization (Part-1) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-1) \| T-SAT |
| RRB Group D - Pure Maths - Areas and Perimeters (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Modern)- Indus Valley Civilization (Part-2) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-2) \| T-SAT |
| RRB Group - D\| General Science - Chemistry - Types of Chemical Reactions (రసాయన చర్యలు -రకాలు)\|T-SAT |
| RRB Group D - Pure Maths - Areas and Perimeters (Part-3) \| T-SAT |
| RRB Group - D\| General Science - Chemistry - Atomic Structure (పరమాణు నిర్మాణం) (Part-1) \| T-SAT |
| RRB Group D - Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-3) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Modern)- Indus Valley Civilization (Part-3) \| T-SAT |

"బలవంతులకు అదృష్టంపై కన్నా తాము చేస్తున్న పని మీదే ఎక్కువ నమ్మకం ఉంటుంది" – స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గైడెన్స్ క్లాసులు

ప్రతీ పోటీ పరీక్షకు సరిపోయేలా టి-సాట్ నెట్వర్క్ అవగాహన తరగతులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించి ప్రసారం చేస్తోంది. ప్రతీ రోజూ నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తున్న గతవారం కార్యక్రమాలను పరిశీలిద్దాం. ఇండియన్ ఎకానమీ సబ్జెక్టుకు సంబంధించి ద్రవ్యోల్బణం, బ్యాంకులు, ఆర్థిక సంస్కరణలు మొదలైన పాఠ్యాంశాలను నిపుణులు వివరించారు. ప్రాచీన భారతదేశ చరిత్ర అంశంలో వేములవాడ చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు, కాకతీయులు వంటి కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ జాగ్రఫీలో భాగంగా అడవులు, ప్రాజెక్టులు ఇంకా మరికొన్ని అంశాలపై సమగ్ర విశ్లేషణ చేశారు నిపుణులు. వెర్బల్ రీజనింగులో వెన్-డయాగ్రమ్స్, బ్లడ్ రిలేషన్స్, డాటా సఫిషియన్సీ, పజిల్ టెస్ట్, మిస్సింగ్ క్యారక్టర్స్ వంటి పాఠ్య భాగాలు ప్రసారం అయ్యాయి.




# GENERAL STUDIES

| |
|---|
| Indian Geography - Forest (అడవులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Verbal Reasoning - Blood Relations \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Forest (అడవులు) (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Economy - Banks (బ్యాంకులు) (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| Verbal Reasoning - Puzzle Test \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (Part-01) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-3) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Verbal Reasoning - Missing Character \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Economy - Development Index \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-4) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - Soils (నేలలు) (Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Verbal Reasoning - Series Test (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Soils (నేలలు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Reasoning (Non Verbal) - Analogy (పోలిక పరీక్ష) \| General Studies for All Competitive Exams \| T-SAT |

""అందరిలోనూ మంచిని చూడటం నేర్చుకుంటే మనలోనూ అది పెరుగుతుంది" - రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| Indian Economy - Development International Trade (Part-01) \| General Studies For All \|\| T-SAT |
| Telangana History (Ancient) - రేచర్ల పద్మనాయకులు \|\| General Studies for All CE \|\| T-SAT |
| Indian Economy - Development International Trade (P-2) \| General Studies For All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-1) \|\| General Studies for All CE |
| Indian Geography - Minerals (ఖనిజాలు) (Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |

## చరిత్రలో ఈ రోజు – జులై 31

- మున్షి ప్రేమ్‌చంద్ (హిందీ మరియు ఉర్దూ కవి) పుట్టినరోజు – 1880
- ప్రముఖ ఉత్తర భారత నేపథ్యగాయకుడు మహమ్మద్ రఫీ మరణం – 1980
- ఉధమ్ సింగ్ (విప్లవాత్మక స్వాతంత్ర్య సమరయోధుడు) ను ఇంగ్లాండ్‌లో ఉరితీశారు – 1940
- కలకత్తా రాష్ట్ర రవాణా సంస్థ స్థాపించబడింది – 1948
- ప్రముఖ పాత్రికేయుడు పాలగుమ్మి సాయినాథ్ కు ప్రతిష్ఠాత్మకమైన రామన్ మెగసెసె అవార్డు లభించింది – 2007
- ప్రముఖ హాస్య నటుడు అల్లు రామలింగయ్య మరణం – 2004

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 01

- ప్రపంచ తల్లి పాలిచ్చే రోజు
- నీరాద్ సి చౌదరి (రచయిత) మరణ వార్షికోత్సవం – 1999
- ఫ్రెంచ్ జీవశాస్త్రవేత్త లామార్క్ జననం – 1744
- భారతజాతీయోద్యమ నాయకుడు బాలగంగాధర తిలక్ మరణం – 1920
- భారత స్వాతంత్ర్యసమరయోధుడు పురుషోత్తమ దాస్ టాండన్ జననం – 1882
- హరికిషన్ సింగ్ సుర్జిత్ (సిపిఎం నాయకుడు) మరణం – 2008

"నిర్లక్ష్యమే నీ నిజమైన శత్రువు" – రమణ మహర్షి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఇన్నోవేషన్ & డిజైన్ థింకింగ్, ఆర్థిక అక్షరాశ్యత కార్యక్రమాలు





ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా రైతులు పండిస్తున్న ఆకు కూరలు అమ్మడానికి పడుతున్న ఇబ్బందులను చూసి కూలింగ్ ఛాంబర్ ను, పంటలను అడవిపందులు నాశనం చేయకుండా సోలార్ వైల్డ్ బోర్ రెపెలెంట్ ను ఆవిష్కరించానని సిఐఎస్టీ కళాశాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. లింగం నాయక్ అన్నారు. మొదటిదైన కూలింగ్ ఛాంబర్ లో ఆకుకూరలు పెట్టుకుంటే తాజాగా ఉంటాయని, సోలార్ రెపెలెంట్ వలన అడవిపందులు, జంతువులు, పక్షుల నుండి రక్షణ లభిస్తుందని అన్నారు. ఆర్థిక అక్షరాశ్యత కార్యక్రమంలో భాగంగా పెరిగే ధరలు, తరిగే రూపాయి విలువల మధ్య సంబంధాలను జివిఎన్ఐటి కళాశాల విద్యార్థులు హిరణ్మయి, మానస తెలియజేశారు. ద్రవ్యోల్బణం వలన ఒక వస్తువు ధరల్లో హెచ్చుతగ్గులుంటాయని, ముడిసరుకు లభ్యత, వాటి వాడకం వలన ఉత్పత్తి చేసే వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటాయని అన్నారు. డిమాండ్ ఉండి సప్లై లేనప్పుడు ద్రవ్యోల్బణం పెరిగే అవకాశముందని విశదపరిచారు.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 02

- సద్దాం హుస్సేన్ కువైట్ పై దాడి చేశాడు – 1990
- పింగలి వెంకయ్య జన్మదినం (భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు భారత జాతీయ జెండా తయారీదారు) – 1876
- బళ్లారి రాఘవ (థియేటర్ ఆర్టిస్ట్) జన్మదినం – 1880
- టెలిఫోన్ ఆవిష్కర్త, స్కాటిష్-కెనెడియన్ శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రాహంబెల్ మరణం – 1922
- ప్రపంచంలో మొదటి భూగర్భ ట్యూబ్ రైల్వే, టవర్ సబ్వే, లండన్ లో ప్రారంభించారు – 1870
- మల్లాది సుబ్బమ్మ (స్త్రీవాద రచయిత, హేతువాది) పుట్టినరోజు – 1924
- ఎలక్ట్రాన్ యొక్క వ్యతిరేక కణమైన పాజిట్రాన్ ను కార్ల్ డేవిడ్ అండర్సన్ కనుగొన్నాడు – 1932
- ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, గాయకుడు, దేవి శ్రీ ప్రసాద్ పుట్టినరోజు – 1979
- ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన క్రికెట్ క్రీడాకారుడు ఎం.వి.శ్రీధర్ జన్మదినం – 1966
- అంతర్జాతీయ బీర్ రోజు (ఆగస్టు మొదటి శుక్రవారం)

## కరెంట్ అఫైర్స్: జూన్ 2025 – అంతర్జాతీయ అంశాలు




అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల్ని పోటీపరీక్షలు రాసే అభ్యర్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలి. అందుకోసం టి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ లో భాగంగా వాటిని అందిస్తుంది. ఈవారం ప్రసారమైన దాంట్లో జూన్ నెలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ముఖ్య సంఘటనల సమాహారం ఉంది. గ్లోబల్ డిస్ ప్లేస్మెంట్ క్రైసిస్, యూఎన్ఎస్సీ, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోని అనేక అంశాలు, ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ నిర్ణయాలు, నూతనంగా తీసుకొచ్చిన ప్రత్యేక దినోత్సవాలు, ఉక్రెయిన్ ఆపరేషన్ స్పైడర్ వెబ్ వివరాలు, జీ7 సమావేశం, 2025లో ఎస్డీజీ ర్యాంకింగ్స్, ఏవి లిస్ట్ వంటి అంశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా వెలువడిన ప్రముఖ నివేదికలు, వివిధ ఆవిష్కరణలు వంటి ప్రతీ ముఖ్యమైన సమాచారంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది

"మనిషి ఔన్నత్యానికి కొలమానం మేధస్సు కాదు హృదయం" – మదర్ థెరెసా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| Current Affairs - International Issues (June - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - International Issues (June - 2025) (Part-2) \| T-SAT |

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగావకాశాల సమాచారం

## ప్రవేశాలు :

- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ లో ఎంబీఏ (క్యాట్–2025) ప్రవేశాలు
- ప్రవేశాలు: ఇండియన్ ఆర్మీ ... 66వ షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్) కోర్సులో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు ప్రవేశాలు

## ఉద్యోగాలు :

- కోల్ కతా సీఎస్ఐఆర్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీలో జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులు
- ఐసీఎంఆర్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనోహెమటాలజీలో  అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- యూపీఎస్సీలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు
- ఐసీఎంఆర్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ ట్యూబర్ క్యూలోసిస్ లో  అసిస్టెంట్, ఎల్.డి.సి తదితర పోస్టులు
- ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లో అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్, అకౌంట్స్ ఆఫీసర్ తదితర పోస్టులు
- ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్ లిమిటెడ్ లో ట్రైనీ ఇంజినీర్, ట్రైనీ ఆఫీసర్, ట్రైనీ అసిస్టెంట్ తదితర పోస్టులు
- తిరుపతి – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నికల్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ లో ఫ్యాకల్టీ  పోస్టులు
- ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్ లిమిటెడ్ ట్రైనీ ఇంజినీర్, ట్రైనీ ఆఫీసర్, ట్రైనీ అసిస్టెంట్ తదితర పోస్టులు
- తిరుపతి – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నికల్ ఆఫీసర్, సెక్యూరిటీ
- ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో కానిస్టేబుల్) జనరల్ డ్యూటీ – స్పోర్ట్స్ కోటా) పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ పోస్టులు

"విజయానికి ఒకే ఒక్క మార్గం మరొక్కసారి ప్రయత్నించడమే" – ఎమర్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆరోగ్యమిత్ర: క్రీడా గాయాలకు కారణాలు – నివారణా చర్యలు



సాధారణంగా ఆడే క్రీడాకారులలో కంటే అప్పుడప్పుడు క్రీడల్లో పాల్గొన్న వారిలోనే ఎక్కువగ క్రీడా గాయాలు అవుతాయని సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి. అమిత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో భాగంగా "క్రీడా గాయాలకు కారణాలు – చికిత్సలు - నివారణా చర్యలు" అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్ క్రీడాకారులు ఆయా క్రీడల్లో సరైన శిక్షణ తీసుకుంటారు కాబట్టి గాయాలు తక్కువగా ఏర్పడుతాయని అన్నారు. ఫ్రేక్చర్స్, షోల్డర్ అండ్ నీ డిస్లొకేషన్స్, జాయింట్స్ లో అంతరాలు కన్పించడం, నిపుణులైన క్రీడాకారులు ఎక్కువగా శ్రమించడం వలన గాయాలు కావచ్చని పేర్కొన్నారు. అలాగే ఏ క్రీడల్లో ఎక్కువగ గాయాలయ్యే అవకాశం ఉంటుంది, వాటికి ఎలాంటి చికిత్సలున్నాయి, చికిత్స అనంతరం ఫిజియోథెరపీ ఎప్పుడు మొదలెట్టాలి, మళ్ళీ గాయం కాకుండా ఎలా జాగ్రత్తపడాలి, పాత గాయాలు ఆర్థరైటిస్ కు దారితీస్తాయా? మొదలైన విషయాలను విపులంగా వివరించారు డాక్టర్ అమిత్ రెడ్డి.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 03

- హిందీ కవి మైథిలి శరణ్ గుప్త జననం – 1886
- గుండె మార్పిడి రోజు
- వేగుంట మోహనా ప్రసాద్ మరణం (ప్రసిద్ధ తెలుగు కవి, రచయిత) – 2011
- ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీపాద పినాకపాణి జననం – 1913
- రైళ్ల కోసం మొదటిసారి ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ భారతదేశంలో ప్రారంభమైంది – 2002
- ప్రముఖ తెలుగు సినిమా నటి వాణిశ్రీ పుట్టినరోజు - 1948

## రైతుమిత్ర: వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే సమాచార సాధనాలు




వ్యవసాయంలో రైతులకు సమాచార సాధనాలు ఏ విధంగా ఉపయోగపడతాయో ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో నిజామాబాద్, రుద్రూర్, కృషి విజ్ఞాణ కేంద్రం నుండి వచ్చిన సైంటిస్ట్ డా. ఎమ్. స్వేత వివరించారు. భారతదేశాభివృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యవసాయరంగంలో పంటల దిగుబడి పెరగడమే కాదు, రైతుల యొక్క ఆర్థిక పరిస్థితులు, జీవన విధానం కూడా మెరుగుపడాలని అన్నారు. ప్రస్థుతం సమాచార వ్యవస్థ అనేది వ్యవసాయానికి చాలా అవసరమని అన్నారు. వ్యవసాయరంగంలో ఉన్న నాలుగు కారకాలైన భూమి, శ్రమ, ధనం, యాజమాన్యాలతో పాటు పరిజ్ఞానం కూడా మరో కారకంగా తోడైందని అన్నారు. ఎందుకంటే ఇప్పుడున్న ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ద్వారా రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకుంటూ, వాటిని రైతులు అవలంబిస్తూ వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు.

"మనం చేసే పనులన్నీ గొప్పవే కాకపోవచ్చు, కానీ వాటన్నింటినీ అత్యంత శ్రద్ధతోనే చేయాలి" – రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఆగస్టు 04th

Rythumithra

04:00PM – 05:00PM

ఆగస్టు 05th

Horticulture

04:00PM – 05:00PM

ఆగస్టు 06th

Saagu Chattalu

04:00PM – 05:00PM

ఆగస్టు 08th

Aarogya Mithra

04:00PM – 05:00PM

ఆగస్టు 09th

Vyavasayam

04:00PM – 05:00PM

ఆగస్టు 10th

Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>ఆగస్టు 07th MANO MITHRA 04:00PM – 05:00PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు RRB GROUP-D<br>5:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30PM - 11:00PM<br>12:30PM – 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM – 04:40PM<br>ఆగస్టు 10th AAROGYAMITHRA 11:00AM – 12:00PM<br>ఆగస్టు 10th MANOMITHRA 12:00PM – 01:00PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>DR. BROAU 01:00PM – 01:55PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>ఆగస్టు 04 నుంచి ఆగస్టు 10 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>ఆగస్టు 04th Spoorthy<br>06:30PM – 07:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;
B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
You Tube Subscribe
LIKE US ON facebook
Follow us on X
https://www.youtube.com/tsatnetwork
https://www.facebook.com/tsatnetwork
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri Bodanapally Venugopal Reddy, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET